TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

విలేకరులు కావలెను

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో
అతితక్కువ సమయంలో గుర్తింపు,
ప్రజాధరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక
రంగంలో ముందుకు దూసుకువెళుతూ..
అందరినీ ఆకట్టుకున్న
'ఆదాబ్ సైబరాబాద్'
దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్


అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

సంప్రదించాల్సిన నెంబర్
8686861338

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 40 | ఆదివారం, ఆగస్టు 23,2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 40 | 23-08-2026 (SUNDAY) | PAGES: 4 | RS : 5/-

## హైదరాబాద్‌లో లండన్ యూనివర్సిటీ క్యాంపస్



హైదరాబాద్, ఆగస్టు 22: లండన్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో లండన్ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. వివిధ విద్యా విభాగాలను ఒకే అకడమిక్ ఫెడరేషన్‌గా అనుసంధానం చేసే ప్రతిపాదనపై చర్చ జరిగింది. వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా విస్తృత విద్యా కోర్సులు అందించనున్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు రామకృష్ణారావు,

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా

## తీర్చిదిద్దే దిశగా అడుగులు

### : సీఎం రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 22: తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు.అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, చర్చించాయి.

నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

## మీ కష్టాలు నాకు బాగా తెలుసు

### : హరీశ్ రావు



హైదరాబాద్, ఆగస్టు 22:పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్ గోపాల్ పేట్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విద్యార్థులను చూసి ఆగి వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే. ఆ చదువుల ప్రాముఖ్యత, విద్యార్థుల కష్టాలు నాకు బాగా తెలుసు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు 7 దశాబ్దాల సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో నిరుపేద విద్యార్థులు ఈ చదువుల ద్వారానే దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు.రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదు వుతున్న వారిలో 95 శాతం మంది నిరుపేద విద్యార్థులేనని.. నామమాత్రపు ఫీజులు కట్టి, నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమాలోనే వాళ్లు నేర్చుకుంటున్నారు. పాలిటెక్నిక్‌ను ఐటీఐలో కలపడం వల్ల అది తన స్టేటస్ కోల్పోతుందన్నారు హరీశ్ రావు. ఇప్పుడున్న విధానం ప్రకారం పాలిటెక్నిక్ పూర్తవగానే ఉంది.

## తెలంగాణ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తోంది..

## కేంద్రంపై మంత్రి పొన్నం ఫైర్..

హైదరాబాద్, ఆగస్టు 22:తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు సృష్టిస్తుందో బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.సిద్దిపేట: తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్-2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు.రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

## అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించం



హైదరాబాద్, ఆగస్టు 22 : గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం ఈరోజు (శనివారం) కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అంజ య్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు.ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను వివరించారు.

## టార్గెట్ చేస్తున్నారు..

### ఆ వ్యాఖ్యల వెనుక ఉన్నవాళ్లను గుర్తించాలి.. కొండా సురేఖ మరో లేఖ..

హైదరాబాద్, ఆగస్టు 22:తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత పరిణామాలు కాకరేపుత ^న్నాయి. తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్నారని ఆరోపిస్తూ మంత్రి కొండా సురేఖ.. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి శనివారం మరో లేఖ రాశారు. తనను టార్గెట్ చేసి, అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఎవరు ఉన్నారనేది గుర్తించి చర్యలు తీసుకోవాలంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి కొండా సురేఖ లేఖ రాశారు. కమిటీ తనకు ఇచ్చిన నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానన్న కొండా సురేఖ.. అయినా కూడా కొంతమంది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు.. తన పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని కొండా సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు కాకరేపుతున్నాయి. చిన్నారెడ్డి, కొండా సురేఖ ఎపిసోడ్‌తో



విభేదాలుబహిర్గతమయ్యాయి. తాజాగా మంత్రి కొండా సురేఖ టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి శనివారం మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబ సభ్యులను కొంతమంది టార్గెట్ చేసుకున్నారని కొండా సురేఖ ఆరోపించారు. టార్గెట్ చేసి తమపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్న నేతల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి రాసిన లేఖలోకొండా సురేఖ విజ్ఞప్తిచేశారు. వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మరోవైపు క్రమశిక్షణా కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చినట్లు కొండా సురేఖతెలిపారు. దీనిపై క్రమశిక్షణ కమిటీ విచారణ జరుగుతుండగానే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు కొంతమంది తనపై బహిరంగ విమర్శలు చేస్తున్నారని సురేఖ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి తీర్పులు ఇవ్వడంతో పాటుగా, తనపై చర్యలు కోరడం వెనుక ఉద్దేశాలను గమనించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఉత్తరాంధ్రకు మరో భారీవరం..

### అనకాపల్లి ఇండస్ట్రియల్ హబ్ పై సీఎం చంద్రబాబు కీలకప్రకటన!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అనకాపల్లి అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లి దశ త్వరలోనే మారబోతుందని అన్నారు. అనకాపల్లి కేవలం బెల్లానికి మాత్రమే పరిమితం కాదని, రాబోయే రోజుల్లో దేశంలోనే అత్యుత్తమ ఇండస్ట్రియల్ హబ్‌గా ఆవిర్భవి స్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు అభిమా నించడమే తమకు అసలైన తృప్తినిస్తుందని పేర్కొన్నారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ పై అసత్య ప్రచారం చేస్తున్నారన్న సీఎంసమాజానికి మంచి చేసే ప్రతి పనిలోనూ సవాళ్లు, విమర్శలు ఎదురవుతాయని, అయినప్పటికీ అభివృద్ధి ప్రయాణం ఆగదని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంటే కొందరు వీటిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ వస్తే



నీటిఎద్దడి తలెత్తుతుందని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. డేటా సెంటర్ ఇంకా ప్రారంభమే కాకముందు నీళ్లు ఇంకిపోయాయని చెప్పడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇలాంటి తప్పుడు సమాచారంతో ప్రజలను భయపెట్టే ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని సూచించారు. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా త్వరలోనే అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు గోదావరి జలాలను తరలిస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ తొలి వారంలోనే ఈ పనులను పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా గోదావరి జలాల తరలింపు వేగవంతంఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా గోదావరి జలాల తరలింపును వేగవంతం చేస్తామని చెప్పారు. దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతంలో నీటి సమస్య తీరి, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతికి అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటింగ్ సాంకేతికత చేశారు.

## ఇరాన్ ఒప్పందానికి సిద్ధంగా ఉంది..

### : ట్రంప్ కీలక వ్యాఖ్యలు..



వాషింగ్టన్: అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యూ ఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఒప్పందానికి రావాలని కోరుకుంటోందని ట్రంప్ తెలిపారు. అయితే, తాను సరైన ఒప్పందంగా పేర్కొంటున్న దానికి మాత్రం ఆ దేశం సిద్ధంగా లేదన్నారు. శుక్రవారం నాడు దక్షిణ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌కు బయలుదేరే ముందు జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇరాన్ వద్ద డబ్బు లేదు. వారికి నౌకాదళం, వైమానిక దళం లేదు. ఇరాన్ తన సైనికులు, పోలీసులకూ జీతాలు చెల్లించడం లేదు. అక్కడ 350 శాతం ద్రవ్యోల్బణం ఉంది. హోర్ముజ్ జలసంధి మొత్తం ప్రాంతంపై మాకు పూర్తి నియంత్రణ ఉంది. ఇరుదేశాల మధ్య ఒప్పందానికి ఇరాన్ ఆసక్తిగా ఉంది. అయితే వాషింగ్టన్ కోరిన షరతులను ఇంకా అంగీకరించ లేదు. నా అభిప్రాయంలో సరైన ఒప్పందం చేసుకోవడానికి వారు సిద్ధంగా లేరు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం' అని పేర్కొన్నారు.కాగా, ఇటీవలే ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన ఆర్థిక చర్యలను ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇరాన్ చమురు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక బదిలీలు, ఎక్స్ఛేంజ్ హౌస్‌లు, షిప్ రిజిస్ట్రీలు, ఫ్రంట్ కంపెనీలతో సహా ఆ దేశ ఆర్థిక జీవనాధారాలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# అర్బన్ మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డికి ఘన సన్మానం



**కాప్రా: అర్బన్ మేడ్చల్ జిల్లా :** బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన గిరివర్ధన్ రెడ్డిని కాప్రా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతల్లో గిరివర్ధన్ రెడ్డి విజయవంతంగా రాణించి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు అంబికా, విజయ్, వినోద్, నిశాంత్, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకాపై అవగాహన



**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజ్‌గిరి:** సెయింట్ మార్టిన్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, టీకాలు వేయించారు.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా కీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో బాలికలకు అవగాహన కల్పించి టీకాలు అందించేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు మేకల సునీత, రాము యాదవ్, జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో చోళ గోల్డ్ లోన్ కార్యాలయం ప్రారంభం



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:**మేడ్చల్ పట్టణంలోని మెయిన్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చోళ గోల్డ్ లోన్ కార్యాలయాన్ని సికింద్రాబాద్ రీజినల్ బిజినెస్ మేనేజర్ దుంబల వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోళ గోల్డ్ లోన్ సంస్థను మొదటి విడతలో పలు ప్రాంతాల్లో 120 బ్రాంచ్‌లతో ప్రారంభించినట్లు తెలిపారు. రెండో విడతలో మరో 500 నూతన బ్రాంచ్‌లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. 1978 లో చోళ సంస్థ వాహన రుణాలను ప్రారంభించిందన్నారు.చోళ గోల్డ్ లోన్ వాయిదాల పద్ధతిలో సులభమైన విధానంలో రుణం పొందవచ్చని తెలిపారు. రుణం పూర్తిగా చెల్లించిన అనంతరం కేవలం ఐదు నిమిషాల్లోనే వినియోగదారులకు వారి బంగారాన్ని తిరిగి అందిస్తున్నామని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు మాదంశెట్టి వెంకటేశం గుప్తా,శ్రీనివాస్ లతో పాటు చోళ గోల్డ్ లోన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెటబాలిక్ సింద్రోమ్ అంటే ఏమిటి.. ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి..

మెటబాలిక్ సింద్రోమ్ అంటే ఒకే వ్యాధి కాదు. శరీరంలో ఒకేసారి కనిపించే పలు ఆరోగ్య సమస్యలు, ప్రమాద కారకాల సమూహాన్ని మెటబాలిక్ సింద్రోమ్‌గా పరిగణిస్తారు. ఇది టైప్-2 మధుమేహం, ఊబకాయం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వంటి జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచుతుంది. అయితే రోజువారీ ఆహారం, వ్యాయామం, నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి అంశాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని నివారించడంతోపాటు ప్రారంభ దశలో నియంత్రించవచ్చు. మెటబాలిక్ సింద్రోమ్ ముప్పును అంచనా వేయడంలో నడుము చుట్టుకొలత, ట్రైగ్లిజరైడ్స్, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు ముఖ్యమైనవి. పురుషుల్లో నడుము చుట్టుకొలత 100 సెంటీమీటర్లకు, మహిళల్లో 90 సెంటీమీటర్లకు మించి ఉండటం, ట్రైగ్లిజరైడ్స్ 150 ఎమ్జి/డీఎల్ కంటే ఎక్కువగా ఉండటం, హెచ్‌డీఎల్ 40 ఎమ్జి/డీఎల్ కంటే తక్కువగా ఉండటం, రక్తపోటు 130/80 కంటే ఎక్కువగా ఉండటం,8 శాతానికి మించి ఉండటం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని పెంచుతాయి. శరీర బరువు ఎంత అన్న అంశం కంటే కొవ్వు ఎక్కడ పేరుకుపోతుందన్నది కూడా ముఖ్యమే. ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉండటం జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచుతుంది.అవసరం ఉన్నవారు బరువు తగ్గడంపై దృష్టి పెట్టాలి. అయితే క్రాష్ డైట్లు లేదా అత్యంత తక్కువ కేలరీల ఆహార విధానాలు దీర్ఘకాలంలో ప్రయోజనం ఇవ్వవు. వీటివల్ల వేగంగా బరువు తగ్గినా, కొవ్వుతోపాటు కండరాల నష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. అందువల్ల




పోషకాలు సమృద్ధిగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా క్రమంగా బరువు తగ్గడం, ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వును తగ్గించడంపై దృష్టి పెట్టడం మంచిది. ఆహారంలో సాధారణ కార్బొహైడ్రేట్లకు బదులుగా సంక్లిష్ట కార్బొహైడ్రేట్లను ఎంచుకోవాలి. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలి. తీసుకునే ఆహార పరిమాణాన్ని నియంత్రించడంతోపాటు శారీరక శ్రమను పెంచడం ద్వారా అదనపు కొవ్వు, కేలరీలను ఖర్చు చేయవచ్చు. తగిన కేలరీలు, మంచి మొత్తంలో ప్రోటీన్ ఉండే సమతుల ఆహారం బరువు నియంత్రణలో సహాయపడుతుంది. మెటబాలిక్ సింద్రోమ్‌ను నివారించేందుకు ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, లీన్ పౌల్ట్రీ, చేపలు, తక్కువ కొవ్వు ఉన్న మాంసం, గుడ్లు, కూరగాయల ఆధారిత ప్రోటీన్ వంటివి చేర్చుకోవాలి. తగినంత నీరు తాగుతూ, చిన్న పరిమాణాల్లో తరచూ భోజనం చేయడం ద్వారా ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకోవచ్చు. ఇది బరువుతోపాటు కొన్ని ఆరోగ్య సూచికల్లో కూడా మార్పులకు దోహదపడుతుంది.వ్యాయామం అవసరం..రోజూ ఏదో ఒక రూపంలో శారీరక వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి. వారానికి సుమారు 150 నిమిషాల వ్యాయామం సూచిస్తున్నారు.

# భూసమస్యల పైన అవగాహన సదస్సు

**- ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న వారు**
**- డాక్టర్ వాసం ఆనంద్ కుమార్**

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ఆగస్టు 23వ తారీకు ఆదివారం కామారం లోని సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ రీసర్చ్ సెంటర్ నందు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూమిపై హక్కులు ఆదివాసులకు ఏవిధంగా ఉన్నాయి ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు ఏ విధంగా సమస్య పరిష్కారం చేయగలము పూర్తిగా అవగాహన చేయడం కోసం ఆనంద్ కుమార్ రావడం జరుగుతుంది
ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పైన పూర్తి అవగాహన కలిగి దానిపైన వర్క్ చేసిన వ్యక్తిగా మన ముందుకు తీసుకువచ్చి




ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యలు 1/70 యాక్టు ఎల్ టి ఆర్ ఏవిధంగా పనిచేస్తాయి అని పూర్తి అవగాహన చేయడం కోసం మనం ముందుకు రావడం జరుగుతుంది
ఏజెన్సీ ప్రాంతంలోని షెడ్యూల్ గ్రామాలలో ప్రస్తుత భూసమస్య తీవ్రంగా ఉన్నందున ఆదివాసులకి పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో అధికారులు గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం జరుగుతుంది మనకు చట్టాల పైన అవగాహన లేకనే ఇట్లాంటి సంఘటనలు జరుగుతున్నాయి కావున తాడ్వాయి మండలం. ఏటూరునాగారం.వెంకటాపురం. వాజేడు. కన్నాయిగూడెం. మంగపేట. గోవిందరావుపేట. ములుగు. మండలాల లో ఉన్న ఆదివాసి పెద్దలు మరియు యూత్ అందరు కూడా వచ్చి చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోగలరని కోరడం జరుగుతుంది

# రూపారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్మా ప్రతినిధులు

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** విద్యార్థి చేతిలో దారుణంగా హత్యకు గురైన ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి కుటుంబాన్ని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ప్రతినిధులు పరామర్శించారు. తుర్కయం జాల్ లోని ఆమె నివాసానికి వెళ్లిన ట్రస్మా ప్రతినిధులు, రూపారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల దాడిలో మృతి చెందడం అత్యంత విచారకరమన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో సమాజంలోని అన్ని వర్గాలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు పిల్లలపై తగిన శ్రద్ధ



చూపకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో పెడధోరణులు, విపరీత ప్రవర్తనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరిస్తే చిన్ననాటి నుంచే పిల్లలను మంచి మార్గంలో నడిపించవచ్చన్నారు. అయితే పిల్లలపై తల్లిదండ్రుల అతిగారాబం కూడా క్రమశిక్షణకు అడ్డంకిగా మారుతోందని తెలిపారు.
గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై ప్రభుత్వ యంత్రాంగం మరింత పటిష్టంగా పనిచేయాలని ఎస్.ఎన్.రెడ్డి కోరారు. మత్తు పదార్థాలు విచ్చలవిడిగా అందుబాటులోకి రావడంతో యువత వాటికి బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి కె. శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాణి, వి. సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణతో పాటు కొండా మల్లేపల్లి, నల్గొండ ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.

# సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి: ఆకుల సతీష్

**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్ చేసింది. ఆకుల సతీష్ ఆధ్వర్యంలోని బృందం బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించింది.గత ఎనిమిది నెలలుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బృందం ఆవేదన వ్యక్తం చేసింది. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్యనగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని తెలిపింది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది.స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్



సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆకుల సతీష్ అండ్ టీమ్ తెలిపింది. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని కోరింది. బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే పనుల్లో జాప్యం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారని బృందం పేర్కొంది. అభివృద్ధి పనుల్లో రాజకీయ కారణాలతో జాప్యం జరిగితే చివరకు నష్టపోయేది సామాన్య ప్రజలేనని అన్నారు.
ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్టీల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జైశంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్ జీ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా అయ్యప్ప మంత్రదీక్ష మంత్రోపదేశ మహోత్సవం

**- కేరళ తాంత్రిక సంప్రదాయంలో తొలిసారిగా అయ్యప్ప భక్తుల సమ్మేళనం**
**- సెప్టెంబర్ 6, 7 తేదీల్లో రెండు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** అయ్యప్ప స్వామి భక్తులకు ఆధ్యాత్మికంగా విశిష్టమైన అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో హైదరాబాద్‌లో కేరళ తంత్ర సంప్రదాయ అయ్యప్ప మంత్రదీక్ష, మంత్రోపదేశ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కె. నిరంజన్ రావు తెలిపారు. సెప్టెంబర్ 6, 7 తేదీల్లో గుడ్లపోచంపల్లిలోని ఏవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి.కేరళ తాంత్రిక సంప్రదాయ పద్ధతుల్లో పూజలు, హోమాలు, మంత్రోపదేశం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అయ్యప్ప పూజా విధానాలను అభ్యసించిన భక్తుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కేరళ ప్రభుత్వ గుర్తింపు పొందిన చెంగన్నూర్ మంత్ర విద్యాపీఠం తాంత్రిక గురుకులంలో ప్రామాణిక ఆలయ పూజా విధానాలు, ఆచారాలను అభ్యసించిన అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.
కేరళకు చెందిన ప్రముఖ తంత్ర గురువు, మంత్ర విద్యాపీఠం అధిపతి బ్రహ్మశ్రీ టి.డి.పి. నంబూద్రి గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, తాంత్రిక సంప్రదాయబద్ధమైన అయ్యప్ప ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అయ్యప్ప స్వామి పూజా విధానాలపై భక్తుల్లో అవగాహన పెంపొందించడం, సంప్రదాయ ఆధ్యాత్మిక విధానాలను పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

**- సెప్టెంబర్ 6న ప్రాక్టికల్ శిక్షణ, భజనలు**

సెప్టెంబర్ 6న తొలి రోజు కార్యక్రమాల్లో భాగంగా ప్రస్తుతం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. అనంతరం అయ్యప్ప భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

**- సెప్టెంబర్ 7న మంత్రోపదేశ మహోత్సవం**

సెప్టెంబర్ 7న రెండో రోజు ప్రధానంగా మంత్రోపదేశం తీసుకునేందుకు నమోదు చేసుకున్న ఔత్సాహికుల కోసం అయ్యప్ప మంత్రోపదేశ మహోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. మంత్రదీక్ష, మంత్రోపదేశంతో పాటు సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
మంత్రోపదేశం తీసుకోవాలనుకునే వారు సెప్టెంబర్ 4వ తేదీలోపు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

**- మహాగణపతి హోమం, పితృ వందనంతో పాటు పలు కార్యక్రమాలు**

మహోత్సవంలో మహాగణపతి హోమం, పితృ వందనం, కలశ పూజ, అభిషేకం, మాతృ వందనం, మంత్రోపదేశం, భిక్షాకరణం తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గురువు మార్గదర్శకత్వంలో మంత్రోపదేశాన్ని స్వీకరించి ఆధ్యాత్మిక సాధనను కొనసాగించేందుకు ఈ కార్యక్రమం భక్తులకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

**- వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాక**

హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలు, ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని పలు రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తులు, స్వాములు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం పరిమిత సంఖ్యలో వసతి సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుమారు 30 మందికి మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉన్నందున ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు.
అయ్యప్ప స్వామి భక్తులు, స్వాములు, ఆధ్యాత్మిక సాధకులు ఈ మహోత్సవంలో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన నమోదు, వసతి, ఇతర వివరాల కోసం కె. నిరంజన్ రావు గురూజీ -- 8712164646ను సంప్రదించాలని తెలిపారు.

# వికారాబాద్ అభివృద్ధికి మరో ముందడుగు.. కొత్త రోడ్లకు శంకుస్థాపన

**- సుమారు 4 కోట్లతో 26, 27, 30, 31, 33 వార్డుల్లో రోడ్ల నిర్మాణ పనులు**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య శనివారం వికారాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నూతన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం సుమారు రూ.4 కోట్ల నిధులతో 26, 27, 30, 31, 33 వార్డుల్లో చేపట్టనున్న రోడ్ల పనులకు ఆమె శ్రీకారం చుట్టారు.
మొదట 26, 31, 33 వార్డులకు సంబంధించిన సుమారు రూ.1.5 కోట్ల విలువైన నూతన రోడ్ల పనులకు ఆర్ఎస్ఎస్ బిల్డింగ్ సమీపంలో చైర్‌పర్సన్ గడ్డం అనన్య శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్లు వేణు, దుర్గం మల్లికార్జున్ గౌడ్, అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
అనంతరం 30వ వార్డులో సుమారు రూ.1.3 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులకు గరీబ్ నగర్‌లోని హనుమాన్ మందిరం సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి--నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగింది.



చివరగా 27వ వార్డుకు సంబంధించిన సుమారు రూ.1.1 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్ల పనులకు గంగారంలోని సురేష్--రాంనగర్, అలీబాగ్‌లోని విశ్వభారతి కళాశాల వద్ద, మున్సిపల్ కార్యాలయం రెండో గేట్ సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ హీరేకర్ రాకేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

TGTEL/26/A4985
ADAAB CYBERABAD

# సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత అన్నీ మాట్లాడతా



**హైదరాబాద్, ఆగస్టు 22::** సీఎం రేవంత్ రెడ్డిపై తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలపై 2 రోజుల క్రితమే అన్నీ చెప్పానని, ఈరోజు (శుక్రవారం) చెప్పడానికి ఏమీ లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్? నుంచి తిరిగి వచ్చిన తర్వాత అన్ని విషయాలపై పూర్తిగా మాట్లాడతానని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలను మంత్రి ఖండించకపోవడాన్ని సీఎల్పీ వేదికగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విమర్శించారు. ఈ విషయం పట్ల మంత్రి కొండా సురేఖను ప్రశ్నించగా, పైవిధంగా స్పందించారు.క్రమ శిక్షణ సంఘానికి లేఖ : ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ ఎంపీ మల్లు రవికి వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని, ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని లేఖలో ఆమె కోరారు.తీవ్ర స్థాయిలో చర్చకు : మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చకు దారి తీశాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులు ఇవ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు భావిసున్నాయి.అందరి టార్గెట్ సీఎం : ఇటీవల మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివా దాలు కాంగ్రెస్ పార్టీని కొంత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతర్గత వ్యవహారాలను బహిరంగంగా చెప్పడం వల్ల ప్రతిపక్షాలకు ఆయుధాన్ని ఇచ్చినట్లే అవుతున్నాయి. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుతమైన రాజకీయ వాతావరణం ఉంటుంది. కానీ ఈ మధ్య అందరూ సీఎం రేవంత్ రెడ్డినే లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం కొంత ఇరుకున పడేస్తుంది.

## డ్రైవింగ్ పరీక్షలో శ్రీకాంత్ ప్రతిభ.. 60కి 58 మార్కులు

- పోలీస్ నియామక మండలి డ్రైవింగ్ టెస్ట్‌లో శ్రీకాంత్ సత్తా
- డ్రైవింగ్ పరీక్షలో 58 మార్కులతో శ్రీకాంత్ అద్భుత ప్రతిభ



**ఆదాబ్ సైబరాబాద్,శంకర్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవింగ్ పరీక్షలో శంకర్‌పల్లికి మండల పరిధి మొకిలా గ్రానికి చెందిన కుతురు శ్రీకాంత్ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్ పోస్టు కోసం నిర్వహించిన పరీక్షలో మొత్తం 60 మార్కులకు 58 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు. వాహనాన్ని సమతల ప్రాంతంలో నిలిపి ప్రారంభించడం, గేర్ మార్చడం, రహదారి అవగాహన, వాహన నియంత్రణ, బ్రేకుల వినియోగం, పార్కింగ్--రివర్సింగ్, ట్రాఫిక్ సంకేతాల పాటింపు తదితర ఏడు అంశాల్లో పరీక్ష నిర్వహించారు. శ్రీకాంత్ అన్ని అంశాల్లో కనీస అర్హత మార్కులు సాధించి క్వాలిఫైడ్ గా నిలిచారు. ఈ ఫలితంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డి షెడ్యూల్‌లో ఎవరిని కలుస్తున్నారో వారి పేర్లు లేవు



**హైదరాబాద్, ఆగస్టు 22:** సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర విదేశాంగ శాఖ అవమానించింది.. లండన్‌కు పర్మిషన్ ఇచ్చారు. కానీ అమెరికాకు వెళ్లేందుకు పర్మిషన్ ఇవ్వలేదు. గతంలో ఏ ముఖ్యమంత్రికి ఈ విధంగా జరగలేదు. ఇది రేవంత్ రెడ్డికి చెంప పెట్టు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అవమానం అని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర విదేశాంగ శాఖ పర్మిషన్ ఇవ్వని విధంగా తప్పుడు నిర్ణయాలు ఏం తీసుకున్నారో బయట పెట్టాలి.రేవంత్ రెడ్డి ఏం తప్పు చేస్తారని కేంద్ర విదేశాంగ శాఖకు తెలిసింది.. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి,కేంద్రం ఇద్దరు సమాధానం చెప్పాలన్నారు..రేవంత్ రెడ్డి షెడ్యూల్ లో ఏం తప్పులు ఉన్నాయో తెలంగాణ ప్రజలకు చెప్పాలి.. రేవంత్ రెడ్డి పై కేంద్రం ఆరోపణలు చేసి అమెరికా పర్యటనను రద్దు చేసింది.. సందర్భం కాని పనులు సీఎం రేవంత్ రెడ్డి ఏం చేద్దామని అనుకున్నారని అడిగారు. సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యాలకు వ్యతిరేకంగా షెడ్యూల్ ఉందా..? రేవంత్ రెడ్డి తన సీఎం పదవికి తగని విధంగా పనులు చేస్తున్నారని కేంద్రం చెప్పకనే చెప్పింది.సీఎం రేవంత్ రెడ్డి మనకు తెలియని విషయాన్ని అమెరికాలో చేస్తున్నారు . ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి,కేంద్రం ఇద్దరూ దాస్తున్నారు. ఏ కారణాలతో రేవంత్ రెడ్డిని ఆపారో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉన్న న్యూయార్క్ మేయర్ మందాని ను కలవడానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్తే ఆపారని అంటున్నారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా అందానీ కోసం పోవాలనుకున్నారా..? లేక న్యూయార్క్ మేయర్ మందాని కోసం పోవాలనుకున్నారా..? ఆగస్టు 27,28 వ తేదీన రేవంత్ రెడ్డి షెడ్యూల్ లో ఎవరిని కలుస్తున్నారో వారి పేర్లు లేవు. రేవంత్ రెడ్డి విదేశాల్లో హవాలా చేస్తున్నారని.. బీజేపీ నేతలు అంటున్నారు.

# మేడిగడ్డ ఏడో బ్లాక్‌లో కాంక్రీట్ లోపం
# అన్నారం, సుందిళ్లలు ఓకే



**హైదరాబాద్, ఆగస్టు 22:** మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ నిర్మాణంలో కాం క్రీట్ నాణ్యత లోపించినట్లు తేలింది. ఈ బ్లాక్ లోని 16 నుంచి 21వ పియర్ వరకు నాణ్యతా లోపాలున్నట్లు కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ సీడబ్ల్యూపీఆర్?ఎస్ నిర్వహించిన కాంక్రీట్ క్వాలిటీ పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. 6 పియర్లలో నాణ్యత లేకపోవడం లేదా ప్రశ్నార్థకంగా ఉన్నట్లు పేర్కొంది. అన్నారంలో ఏ బ్లాక్‌లోనూ, ఏ పియర్‌లోనూ సమస్య లేదని, నాణ్యత బాగుందని స్పష్టం చేసింది. సుందిళ్ల బ్యారేజీలో కూడా కాంక్రీట్ నాణ్యత బాగుందని, ఒక బ్లాక్‌లో ఒక శాతం మాత్రమే సమస్య ఉందని పేర్కొంది.నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో 2 పరీక్షల నిర్వహణ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో భాగంగా ఇప్పటికే పలు పరీక్షలు జరుగుతున్నాయి. బ్యారేజీల కాంక్రీట్ స్ట్రక్చర్ నాణ్యత ఎలా ఉంది? డిజైన్ ప్రకారం వరద ప్రవాహం వెళ్తుందా? లేక ఇంకేమైనా సమస్యలున్నాయా? వీటికి కాంక్రీట్ నాణ్యతకు ఉన్న సంబంధంపై అధ్యయనం జరిగింది. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో రెండు పరీక్షలు నిర్వహించింది. అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ టెస్ట్, రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌ల ఆధారంగా బ్యారేజీల కాంక్రీట్ నాణ్యతపై చేసిన అధ్యయన నివేదికను సీడబ్ల్యూపీఆర్?ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ఎంఎస్? హనుమంతప్ప కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్‌కు పంపారు. మేడిగడ్డ బ్యారేజీ 8 బ్లాక్‌లలో 68 స్పిల్‌వే గేట్లు, 17 అండర్ స్లూయిస్ గేట్లు కలిపి 85 రేడియల్ గేట్లున్నాయి. వీటికి సంబంధించిన అన్ని పియర్స్‌పై అధ్యయనం జరిగింది.ఆరో బ్లాక్ కాంక్రీట్ నాణ్యతపై సందేహం : బ్యారేజీలో 84,800 యూపీవీ, 50,400 ఆర్‌హెచ్‌టీ నమూనాలు సేకరించి పరీక్షించారు. 8 బ్లాక్‌లకుగాను ఒకటి నుంచి ఆరు, ఎనిమిదో బ్లాక్‌లో ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని పేర్కొంది. అన్నారం, సుందిళ్లలో కొన్ని ఎక్సలెంట్, గుడ్ అని పేర్కొనగా మేడిగడ్డలో మాత్రం గుడ్, సంతృప్తికరం అనే నిర్ధారణలు ఎక్కువగా ఉన్నాయి. ఆరో బ్లాక్‌లోని 33,34వ పియర్‌లో తక్కువ భాగం కాంక్రీట్ నాణ్యతపై సందేహం వ్యక్తం చేసినా 95 శాతం ఫలితాలు బాగున్నాయి కాబట్టి మొత్తమ్మీద కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరమేనని పేర్కొంది. అయితే 2023లో కుంగిన ఏడో బ్లాక్‌లో మాత్రం రెండు పరీక్షల్లోనూ నాణ్యతకు సంబంధించి లోపాలు వెలుగు చూశాయి.నాణ్యతలో పూర్తిగా సందేహాలున్నట్లు పేర్కొంది. ఈ బ్లాక్‌లో మొత్తం 11 పియర్స్ ఉండగా12 నుంచి 15 వరకు, తర్వాత 22వ పియర్ బాగున్నాయి. 22వ పియర్‌లో కూడా 3.9 శాతం ఫలితాలు సందేహం, 1.9 శాతం పూర్ అని నివేదికలో పేర్కొన్నా మిగిలిన ఆరు పియర్లలో చాలా ఎక్కువగా ఉండటంతో ఇవి సమస్యగా పేర్కొంది. అత్యధికంగా నాణ్యత సందేహం, పూర్ అని పేర్కొన్న వాటిలో 19, 18, 20, 17, 21, 16వ పియర్‌లకు సంబంధించి వరుసగా 73.3శాతం, 65.5, 61.1, 50.5, 49.9, 41.3 శాతాలుగా ఉన్నాయి. వీటి పునరుద్ధరణకు సమగ్ర పరిశీలన, అనుబంధ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ ఎస్ సిఫార్సు చేసింది.అన్నారంలో ఎలాంటి సమస్యా లేదు : అన్నారం బ్యారేజీలో నూటికి నూరు శాతం ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని నివేదిక వెల్లడించింది. ఇందులో నాలుగో బ్లాక్‌లోని ఐదు పియర్స్‌లో మాత్రమే స్వల్ప సమస్యలున్నాయి. బ్లాక్‌లవారీగా చూస్తే నాలుగో బ్లాక్ కన్సాలిడేటేడ్ నివేదిక ప్రకారం 1.1 శాతం సమస్య ఉంది.ఇందులో కూడా 42వ పియర్ దిగువ భాగంలో కుడివైపు కొద్దిగా సమస్య ఉందని ఫలితాలన్నింటిలో కాంక్రీట్ నాణ్యత చాలా బాగున్నట్లు రాగా రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌లలో ఓ బ్లాక్‌లో కొన్ని నమూనాల్లో తేడా వచ్చినా బ్యారేజీ మొత్తమ్మీద చూసినపుడు నాణ్యత స్థిరంగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# ఫార్మా కంపెనీలో పేలిన రియాక్టర్ - ఇద్దరు కార్మికుల మృతి - మరో 9 మందికి గాయాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా :** భూదాన్ పోచంపల్లి మండల పరిధి దోతిగూడెం గ్రామంలోని హెజిలో ఫార్మా కంపెనీలో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. రియాక్టర్ పేలడంతో భారీ శబ్దాలు వచ్చాయి. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 9 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.భారీ శబ్దాలతో పేలిన రియాక్టర్ : స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, హెజిలో ఫార్మా కంపెనీలో భారీ శబ్దంతో రియాక్టర్ పేలడంతో గ్రామస్థులు భయంతో ఉలిక్కిపడ్డారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చి చూసేసరికి పరిశ్రమ నుంచి భారీ ఎత్తున మంటలు ఎగిసి పడటం గమనించారు. పరిశ్రమ యాజమాన్యం అప్రమత్తం అయ్యి అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలంలో 10 మందికి పైగా ఉన్నారని అక్కడే పని చేసే ఇతర కార్మికులు తెలిపారు. వారిలో ఇద్దరు చనిపోగా, 9 మంది గాయాలయ్యాయని, క్షతగాత్రులను వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఇదే పరిశ్రమలో 3 నెలల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదం కావడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు : నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి చెందిన చెన్ను నాగిరెడ్డి (31), ఖమ్మం జిల్లా చౌదారం గ్రామానికి చెందిన నాగనబోయిన నరేశ్ కుమార్ (29) మృతి చెందగా, రాణబోతు రాజశేఖర్ రెడ్డి (38), శ్రీహరి మేడ (27), చెన్నారెడ్డి శివకుమార్ రెడ్డి (30), మారెళ్ల యోహాన్ (26), వేదుల చెన్న కేశవులు (38) యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కంబంపాటి యేసుదాసు (25), దూడల శివశంకర్ (28), శాకేటి గణేశ్? (30), పెంట్యాల రవి(42)లకు హైదరాబాద్?లోని సన్‌షైన్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కంపెనీలను మూసేయాలి : ఇదిలా ఉండగా, హెజిలో కంపెనీ గేటు ముందు అంతమ్మ గూడెం, దోతిగూడెం గ్రామస్థులు ధర్నాకు చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లే ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాపోయారు. ఈ ప్రాంతంలో ఉన్న రసాయన పరిశ్రమలను వెంటనే మూసివేయాలని, లేకుంటే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# సహజ న్యాయసూత్రం ప్రకారం ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదు



**హైదరాబాద్, ఆగస్టు 22:** కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తోందని బీసీలను ఒకలా, రెడ్డిలను మరోలా చూడట్లేదని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. (శనివారం) ఏబీఎన్‌తో మాట్లాడిన ఆయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిం చారు. కొండా సుస్మిత వ్యవహారంపై అధి ష్ఠానం స్పందించిందని, ఈ మేరకు మం త్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. దీనిపై మంత్రి సురేఖ వాట్సాప్‌లో వివరణ లేఖను పంపినట్టు తెలిపారు. అయితే.. ఈ లేఖపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో పార్టీ పెద్దలు చర్చిస్తున్నారని చెప్పారు.సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని పేర్కొన్న కొండా సురేఖ వివరణను మల్లు రవి వ్యతిరేకించారు. ‘పార్టీకి వ్యతిరేకంగా ఒకరు మాట్లాడుతుంటే దేవదాయశాఖ మంత్రి హోదాలో ఉన్న కొండా సురేఖ ఎందుకు స్పందించలేదు? పార్టీ సహజ న్యాయ సూత్రాల ప్రకారం ఖండించాల్సింది. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారు?’ అని ప్రశ్నించారు. కాగా.. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై సుస్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన అంశంపై కూడా మల్లు రవి స్పందించారు. ఈ విషయంపై ఇప్పటివరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని, సమయం వచ్చినప్పుడు ఆ అంశాన్ని సుమోటోగా స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

# వేలేరు మండలానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే శ్రీహరికి వినతి



**వేలేరు:** వరంగల్ జిల్లా వేలేరు మండలంలోని రైతులకు సాగునీరుఅందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు, రైతులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని సాగు భూములకు గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న సాగునీటి పనులను వేగవంతం చేయాలని కోరారు. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వత పరిష్కారం కోసం ఎత్తిపోతల పథకాలు, పైప్‌లైన్, కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. వేలేరు మండలానికి గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు అందించి రెండు పంటలకు సాగునీరు కల్పిస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇచ్చిన హామీని గుర్తు చేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారావు, సర్పంచ్ మరిజె అనిత, నాయకులు విజేందర్ రెడ్డి, జానీ, హరీఫ్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్.



**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన యూకే పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ యూని వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్‌తో సమావేశం కావడం రాజకీయంగా తీవ్ర చర్చనీ యాంశమైంది. పరిపాలన, ప్రభుత్వ విధానా లపై చర్చించేందుకు నిన్న జరిగిన ఈ భేటీపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మాయా ట్యూడర్ ఒక ‘భారత వ్యతిరేకి’ అని, అలాంటి వ్యక్తితో సీఎం భేటీ కావడం సరికాదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఎవరీ మాయా ట్యూడర్? ఆమె నేపథ్యం ఏమిటి? ఈ వివాదానికి కారణమేంటి? అనే విషయాలు ఆసక్తికరంగా మారాయి.ఎవరీ మాయా ట్యూడర్?మాయా ట్యూడర్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని ప్రతిష్ఠాత్మక బ్లావత్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో పాలిటిక్స్ అండ్ పబ్లిక్ పాలసీ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె సెయింట్ హిల్డాస్ కాలేజీలో ఫెలోగా కూడా ఉన్నారు. ప్రధానంగా దక్షిణాసియాలో ప్రజాస్వామ్య, సమర్థవంతమైన రాజ్యాల ఆవిర్భావంపై ఆమె పరిశోధనలు కేంద్రీకృతమై ఉంటాయి. ప్రజాస్వామ్యాలు ఎలా ఏర్పడతాయి, ఎలా నిలదొక్కుకుంటాయి, జాతీయవాదానికి-ప్రజాస్వామ్యానికి మధ్య ఉన్న సంబంధం, అధికారంలో ఉన్న బలమైన పార్టీలు ఎలా అధికారం కోల్పోతాయి వంటి అంశాలపై ఆమె విస్తృతంగా అధ్యయనం చేశారు.వివాదానికి కారణమైన వ్యాసాలు, రచనలు2013లో మాయా ట్యూడర్ ‘ది ప్రామిస్ ఆఫ్ పవర్: ది ఆరిజిన్స్ ఆఫ్ డెమొక్రసీ ఇన్ ఇండియా అండ్ ఆటోక్రసీ ఇన్ పాకిస్థాన్’ అనే పుస్తకాన్ని రచించారు. నిరంకుశ పాలన వైపు వెళ్లిందనే అంశాలను ఈ పుస్తకంలో ఆమె విశ్లేషించారు. భారతదేశంలోని సమ్మిళిత జాతీ యవాద ఉద్యమమే ఇందుకు ఒక కారణమని ఆమె పేర్కొన్నారు.అయితే, 2023లో ఆమె ‘జర్నల్ ఆఫ్ డెమొక్రసీ’లో రాసిన ‘వై ఇండియా స్ డెమొక్రసీ ఈజ్ డయింగ్’ అనే వ్యాసం తీవ్ర వివాదాస్పదమైంది. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం క్షీణిస్తోంద’ని ఆమె ఆ వ్యాసంలో విశ్లేషించారు. సరిగ్గా ఈ వ్యాసాన్నే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. భారత వ్యతిరేక రచనలు చేసే వ్యక్తితో ముఖ్యమంత్రి సమావేశం కావడం రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ వాదన ఇదే..మరోవైపు, మాయా ట్యూడర్ పరిశోధన కేవలం భారతదేశానికే పరిమితం కాదు. ఆమె వివిధ దేశాల రాజకీయ వ్యవస్థలు, జాతీయవాదంపై కూడా అధ్యయనాలు చేశారు. బీజేపీ విమర్శ లపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో సహకారాన్ని అన్వేషించే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సమావేశం జరిగిందని స్పష్టం చేసింది. ఒక విద్యావేత్తతో జరిగిన సమావేశాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదని పరోక్షంగా సూచించింది.

ఆదివారం,
ఆగస్టు 23, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# అక్రమ నిర్మాణం..
# కడతేరిన ఇద్దరి ప్రాణం.!

## గచ్చిబౌలి అంజయ్య నగర్ లో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం..!














- ఇద్దరు కార్మికులు మృతితో తీవ్ర విషాదం.. ప్రాణాపాయ స్థితిలో మరో ఇద్దరు కార్మికులు
- నాలాకు ఆనుకొని 50 గజాల స్థలంలో  ఏడూ అంతస్తుల భవనం నిర్మించిన నిర్మాణదారుడు
- రాబడే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- నోటరీ ప్రాంతమైన అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, న్యూ హాఫీజ్ పెట్, మార్తాండ నగర్, ప్రేమ్ నగరులో వెలిసిన వందలాది ఆక్రమణ నిర్మాణాలు
- రంగంలో హైడ్రా, పోలీస్, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్ విభాగాలు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ సృజన హైడ్రా కమీషనర్ రంగనాథ్

**ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి:** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన టైల్స్ కార్మికులు ఉమేశ్ కారే (34), మోపత్ (42)గా గుర్తించారు. మరో కార్మికుడిని స్థానికులు సురక్షితంగా బయటకు తీసి చికిత్స కోసం కేర్ ఆస్పత్రికి తరలించారు. కేవలం 50 గజాల స్థలంలో నిర్మించిన ఈ భవనం పక్కనే నాలా ఉండటం ప్రమాదంపై పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణం దాదాపు పూర్తయి అద్దెలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న సమయంలోనే భవనం కుప్పకూలినట్లు తెలుస్తోంది. భవనం శిథిలాలు పక్కనే ఉన్న వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై పడటంతో దాని కొంత భాగం దెబ్బతింది. సమీపంలోని హాస్టల్‌పైనా శిథిలాలు పడటంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. భారీ యంత్రాలతో శిథిలాలను తొలగిస్తూ గాలింపు కొనసాగించారు.

## అక్రమ నిర్మాణమే కారణమా?

భవన నిర్మాణంలో నిబంధనలు పాటించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా లేకుండా కేవలం 50 గజాల స్థలంలో ఏడంతస్తుల భవనం నిర్మించారని చెబుతున్నారు. భవనంపై అదనంగా పెంట్‌హౌస్ కూడా నిర్మించినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. నాలాను ఆనుకుని ఇలాంటి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణానికి సంబంధించిన బిల్డర్ సాజిద్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. భవనం యజమాని ఎవరనేది పూర్తిగా స్పష్టత రావాల్సి ఉంది. నిర్మాణ సమయంలోనే అధికారులు చర్యలు తీసుకుని ఉంటే ప్రమాదాన్ని నివారించవచ్చని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్రమ కట్టడాలపై ప్రత్యేక డ్రైవ్

ప్రమాద స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, నాలాలను ఆక్రమించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక అక్రమ భవనాలు ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలని యజమానులను ఆదేశించారు. త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అధికారుల పరిశీలన

ఘటనా స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనతో పాటు పలువురు అధికారులు పరిశీలించారు. సహాయక చర్యలను పర్యవేక్షించి, ప్రమాదానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరించారు. భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిర్మాణ నాణ్యత, సెట్‌బ్యాక్‌లు, నాలా నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# 48 మందికి జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు- సెప్టెంబర్ 5న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి



న్యూ ఢిల్లీ :పాఠశాల విద్య, అక్షరాస్యతకు చేసిన సేవలకు గుర్తింపుగా 48 మంది ఉపాధ్యాయులకు ప్రభు త్వం శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ అవార్డులు 2026ను ప్రకటించింది. అవార్డు గ్రహీతల జాబితాలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఉపాధ్యాయులతో పాటు కేంద్రీయ విద్యాలయ సంఘటన్, నవోదయ విద్యాలయ సమితి, సైనిక్ పాఠశాలలు, ఆదర్శ గిరిజన పాఠశాలలు, పి.ఎం. శ్రీ పాఠశాలలు వంటి సంస్థలకు చెంది న వారు కూడా ఉన్నారు. 2026 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము సెప్టెంబర్ 5న దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 48 మంది పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అలాగే, పురస్కారం అందుకున్న ప్రతి ఒక్కరి అద్భుతమైన కృషి, సేవలను తెలియజేసే లఘు డాక్యుమెంటరీలను కూడా ప్రదర్శిస్తారు. కాగా, ఎంపికైన వారిలో 26 మంది పురుషులు కాగా, 22 మంది మహిళలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయుల కృషిని గుర్తించి, వారి సేవలను గౌరవించేందుకు ఏటా ఈ పురస్కారాలను అందిస్తున్నారు. ఎవరెవరికి అవార్డులు వరించాయంటే!అవార్డు గ్రహీతల జాబితాలో గోవా నుంచి మహాదేవ్ హనమంత్ షిండే, గుజరాత్ నుంచి నితిన్ కుమార్ మహేంద్రకుమార్ పాఠక్, హరియాణా నుంచి అనిల్ కౌశిక్, హిమాచల్ ప్రదేశ్ నుంచి మంజరి వి. మహాజన్ ఎంపికయ్యారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన జాఫర్ ఆలమ్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే, జమ్మూకశ్మీర్ నుంచి మహమ్మద్ అయాజ్ రైనా, మధ్యప్రదేశ్ నుంచి అర్చనా శుక్లా కూడా ఈ ఏడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యా రు. వీరితో పాటు మహారాష్ట్ర, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, లద్ధాఖ్ తదితర ప్రాంతాల నుంచి కూడా ఉపాధ్యా యులు ఎంపికయ్యారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ ఏడాది అర్హులైన ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో స్వీయ దరఖాస్తులను స్వీకరించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పోర్టల్ ద్వారా జూన్ 15 నుంచి జులై 20 వరకు దరఖాస్తు ప్రక్రియ జరిగింది. వీటిని పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ మూడు దశల్లో పరిశీలించింది. ముందుగా జిల్లా స్థాయిలో, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో, చివరగా జాతీయ స్థాయిలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాల విద్య నాణ్యత మెరుగు దల, వినూత్న బోధనా పద్ధతులు, సమాజంపై ప్రభావం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి పురస్కారాలను బహుకరించనున్నారు.సేవలను జాతీయ స్థాయి లో గుర్తించి అయితే, జాతీయ ఉత్తమ ఉపాధ్యా య అవార్డుల ప్రధాన ఉద్దేశం, దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయుల ప్రత్యేక సేవలను గుర్తించి గౌరవించడం. అంతేకాదు, తమ నిబద్ధత, కృషి, అంకితభావంతో పాఠశాల విద్య నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన ఉపాధ్యాయులను ఈ అవార్డులతో సత్కరిస్తారు. కాగా, ఉపాధ్యాయులు కేవలం పిల్లలకు పాఠ్యాంశా లను బోధించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే, అలాంటి సేవలను జాతీయ స్థాయిలో గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశం. కాగా, ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌కాస్ట్ ప్లాట్‌ఫామ్‌తో పాటు, మంత్రిత్వ శాఖకు చెందిన సోషల్ మీడియా వేదికల్లోనూ ఇతర ప్రసార కార్యక్రమాల్లోనూ వీక్షించవచ్చు. మొత్తంగా 48 మంది అత్యుత్తమ ఉపాధ్యా అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రపతి ల

# నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభం



ఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభమైంది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించనుంది. ఈ సమావేశానికి ముందు వందేమాతరం గీతంలోని ఆరు చరణాలనూ నేతలంతా ఆలపించారు. అనంతరం రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ ప్రారంభమైంది.ప్రజా జీవితంలో ప్రధాని మోదీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ కార్యాచరణపైనా చర్చ జరగనుంది. అక్టోబర్ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ప్రధానమంత్రిగా ఆయన పదవీకాలం వరకు సాగిన ప్రయాణాన్ని ప్రజలకు వివరించడంపై చర్చించనున్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. కాగా, బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, డీకే అరుణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.మరోవైపు, నితిన్ నబీన్ కొత్త టీమ్‌లో అనుభవం, యువ నాయకత్వం, ప్రాంతీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా ప్రాతినిధ్యం కల్పించారు. దీంతో స్మృతి ఇరానీ, రామ్ మాధవ్, బిప్లబ్ దేవ్, సునీల్ బన్సల్ తదితరులకు కీలక బాధ్యతలు దక్కాయి.

# జైషే మహ్మద్ కొత్త ఎత్తుగడ.. అజార్ త్యాగం పేరిట యువతకు ఉగ్రవాదం ఎర..!



న్యూ ఢిల్లీ :ఆపరేషన్ సింధూర్ తర్వాత జైషే మహ్మద్ అధి నేత మసూద్ అజార్ పేరుతో సాగు తున్న ప్రచా రంపై భారత నిఘా సంస్థలు అప్రమత్తమయ్యా యి. అజార్ ఆరోగ్యం క్షీణించిందన్న ప్రచారం నేపథ్యంలో అతడు బహిరంగంగా కనిపించడం లేదు. పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ అతడిని అజ్ఞాతం లో ఉంచినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. అజార్ బయటకు రాకపో యినా అతడి ప్రసంగాలు, తీవ్రవాద భావజా లాన్ని మాత్రం జైషే మహ్మద్ విస్తృతంగా ప్రచా రం చేస్తోంది. యువతను ఆకర్షించేందుకు వాటినే ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తున్నట్లు అధి కారులు చెబుతున్నారు. లష్కరే తోయిబా అధినేత హాఫీజ్ సయీద్, హిజ్బుల్ ముజాహి దీన్ అధినేత సయ్యద్ సలాహుద్దీన్‌తో పోలిస్తే అజార్ ప్రసంగాలకు ఎక్కు ఆదరణ ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి.ఆపరేషన్ సింధూర్ తర్వాత అజార్ పరిస్థితిపై జైష్ కార్యకర్తల్లో అనుమానాలు మొదలయ్యాయి. దాంతో అతడి పాత ప్రసంగాలు, వీడియోలను కొత్తవిగా ప్రచారం చేసినట్లు అధికారులు గుర్తించారు. వాటిపై అనుమానాలు పెరగడంతో తర్వాత వ్యూహాన్ని మార్చారు. అజార్ ఎందుకు అజ్ఞాతంలో ఉన్నాడో కార్యకర్తలకు వివరించడం మొదలు పెట్టారు. కొత్తగా చేర్చుకునే యువతకు అజార్ ప్రసంగాలను పదేపదే వినిపిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అతడి పేరుతో పనిచేయాలని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూర్‌లో అజార్ కుటుంబంలో పలువురు చనిపోయిన విషయాన్ని కూడా ప్రచారానికి ఉపయోగిస్తున్నట్లు వెల్లడించాయి. అజార్ కుటుంబసభ్యుల మరణాలను 'త్యాగం' గా చూపుతూ యువతలో సానుభూతి పెంచుతున్నట్లు తెలిపారు. రెచ్చగొడుతున్నట్లు పేర్కొన్నారు.

# ఢిల్లీలో మళ్లీ నిరసన సెగ.. ఈ సారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా

ఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరే కంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హటా వో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో పలువురు రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేయగా, కొందరు ఆర్థిక అసమానతల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుమారు 5.4 మిలియన్ల ఫాలోవర్లున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఆగస్టు 21 తేదీన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఆ పేజీ ఇదివరకే పోస్ట్ పెట్టింది.





జంతర్ మంతర్ లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ హటా వో ఆందోళన్ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు వరకు రామ్‌లీలా మైదానంలో నిర్వహిం చుకునేందుకు తొలుత అనుమతిచ్చారు. కానీ ఒకరోజు ముందు నిరసన వేదికను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు జంతర్ మంతర్‌లోనే శాంతియుతంగా ఆందోళన చేపడతామని నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ అగ్నిహోత్రి చెప్పారు.రిజర్వేషన్ చట్టాలను బలవంతంగా రుద్దుతున్నారు. .బిహార్ నుంచి ఆందోళనలో పాల్గొన్న ప్రత్యూష్ గౌర్ అనే వ్యక్తి రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిం చారు. వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. దీనివల్ల ఎక్కువ మార్కులు సాధించిన జనరల్ కేటగిరీ అభ్యర్థు లకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు నిరసనల తరువాతే ప్రజలు డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం సరికాదన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై కాకుండా మతాలు, కులాలపై శ్రద్ధ పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

# 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్' పండగ ముందు ప్రజలపై భారం'




న్యూ ఢిల్లీ : దేశీయ మార్కెట్లో చక్కెర ధరలు ఇటీవల ఒక్క సారిగా పెరిగిన నేపథ్యంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. మోదీ ప్రభుత్వం విధానాల వల్ల పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపించింది. 'మోదీ ప్రభుత్వ విధానాల్లోని చేదు, చక్కెరలోని మాధుర్యానికి పాకింది' అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చమత్కరించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆయన శనివారం చేసిన ఎక్స్‌లో ఒక పోస్టు పలు ప్రశ్నలు సంధిం చారు."మోదీ ప్రభుత్వానికి నేను సూటిగా మూడు ప్రశ్నలు అడుగుతున్నా. ప్రపంచంలోనే అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు, ఎగుమతిదారు అయిన భారతదేశంలో, చక్కెర నిల్వలు గత 9 ఏళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి ఎందుకు పడిపోయాయి ఎగుమతులను నిలిపివేసి, 10 లక్షల టన్నుల చక్కెరను సుంకం లేకుండా దిగుమతి చేసుకునే స్థాయికి మనం ఎలా చేరుకున్నాం?. ఇక రెండోది, మూడు నెలల్లో చక్కెర ధర దాదాపు 40 శాతం పెరిగింది. పండుగలకు ముందు ప్రజలపై ఇంత భారం మోపుతున్న ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యులు? మూడోది, దేశంలో చక్కెర కొరత ఉన్నప్పుడు, ప్రభుత్వం విదేశాల నుంచి చక్కెరను దిగుమతి చేసుకుం టున్నప్పుడు, జు20 కోసం ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి చెరకు, ధాన్యాన్ని మళ్లించే విధానాన్ని ఎందుకు సమీక్షించడం లేదు? ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'- మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుమార్కెట్‌లో చక్కె ర కొరతను నివారించేందుకు కేంద్రం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. చక్కెర సరఫరా పెంచడం, కృత్రిమ కొరతను నివారించడం, ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు వీలుగా నిల్వలపై ఆంక్షలు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నెలకు 10 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ విక్రయించే, వినియోగించే పెద్ద వ్యాపారులు, పరిశ్రమలు తమ వద్ద 15 రోజులకు సరిపడా నిల్వలనే ఉంచుకోవాలని ఆదేశించింది. మిఠాయిలు, ఇతర పదార్థాలు, శీతల పానీయాల తయారీదారులు, ఆహారశుద్ధి యూనిట్లు, అమ్మకం దారులు, ఇతర సంస్థాగత కొనుగోలుదారులపై ఈ ఆంక్షలు విధించింది. నవంబరు 30 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని కేంద్రం తెలిపింది. చక్కెర కొరత రాకుండా ముడి పంచదారను 10 లక్షల టన్నుల మేర అక్టోబరు 31 లోపు దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. గతేడాది ఇదే సమయంలో టన్ను 3 వేల 900 రూపాయులగా ఉన్న పంచదార ధర ఇప్పుడు 5,400 - 5,500 స్థాయికి చేరిన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలు తీసుకుంది. దాదాపు పదేళ్ల తర్వాత విదేశాల నుంచి చక్కెర దిగుమతులకు కేంద్రం అవకాశం కల్పించడం గమనార్హం.

# ముంబైలో మరో భారీ వంతెన.. 90 నిమిషాల జర్నీ ఇక 10 నిమిషాల్లోనే..!



ముంబై :మహానగరంలో ట్రాఫిక్ కష్టాలను తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదాచేసే మరో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకారం చుట్టింది. నగరంలోని వెర్సోవా , మధ్ ఐలాండ్ ప్రాంతాలను కలుపుతూ మలాడ్ క్రీక్ పై రూ.2,395 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక కేబుల్ ఆధారిత వంతెన (కేబుల్-స్టేయ్డ్ బ్రిడ్జ్) నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ వంతెన అందుబాటులోకి వస్తే ప్రస్తుతం 60 నుంచి 90 నిమిషాలు పట్టే ప్రయాణానికి ఇక కేవలం 10 నిమిషాలే పడుతుంది. ప్రస్తుతం వెర్సోవా, మధ్ ఐలాండ్ మధ్య ప్రత్యక్ష రోడ్డు కనెక్టివిటీ లేదు. మలాడ్ క్రీక్ ఈ రెండు ప్రాంతాలను వేరు చేస్తోంది. దాంతో రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 18 నుంచి 20 కిలోమీటర్ల దూరం.. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ట్రాఫిక్‌ను బట్టి ఈ ప్రయాణానికి గంట నుంచి గంటన్నర సమయం పడుతోంది. ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణికుల కోసం జెట్టీ సర్వీసు అందుబాటులో ఉన్నప్పటికీ, అది పూర్తిస్థాయి పరిష్కారం చూపడం లేదు.ఈ జెట్టీ సర్వీసు ఏడాదిలో కేవలం ఎనిమిది నెలలు మాత్రమే పనిచేస్తుంది. వర్షాకాలంలో భద్రతా కారణాల దృష్ట్యా దీనిని నిలిపివేస్తారు. పరిమిత వేళల్లో మాత్రమే నడిచే ఈ సర్వీసు రోజువారీ ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతున్నది.


# ఉక్రెయిన్ షాపింగ్ మాల్‌పై అటాక్‌లో 16 మంది మృతి.



కీవ్: ఉక్రెయిన్ షాపింగ్ సెంటర్‌పై రష్యా డ్రోన్ దాడి చేసింది. ఆ శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. ఈ ఘటనలో 16 మంది మృతిచెందగా, 130 మంది గాయపడ్డారు. కిరివి రిహ్‌లో ఉన్న షాపింగ్ మాల్‌పై శుక్రవారం దాడి జరిగింది. 9 మంది మిస్సింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆ దాడి గురించి స్పందించారు. రెండు దశల్లో అటాక్ జరిగినట్లు చెప్పారు. ఎమర్జెన్సీ వర్కర్లను టార్గెట్ చేస్తూ రెండోసారి డ్రోన్ దాడి జరిగింది. ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వేర్‌హౌజ్‌లను టార్గెట్ చేసిన రష్యా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. దినిప్రపెట్రోస్కీ ప్రాంతంలోని షాపింగ్ సెంటర్‌పై జరిగిన దాడిలో 13 మంది గాయపడినట్లు తెలిసింది.

# సీఎం యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు

ఉత్తర్‌ప్రదేశ్:ఉత్తర్‌ప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక రాజకీయ నేతల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించింది ప్రభుత్వం. ఎన్నికలకు ముందు 52 మంది కీలక నేతలకు బుల్లెట్?ప్రూఫ్? జాకెట్లను అందించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ జాబితాలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కో బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు రూ.10 లక్షలు ఉంటుందని సమాచారం.రాష్ట్రంలోని కీలక రాజకీయ నాయకులకు భద్రతా చర్యల్లో భాగంగా బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు సమాచారం. మొత్తం 52 జాకెట్లను రెండు దశల్లో అందించినట్లు తెలుస్తోంది. మొదటి దశలో ఎనిమిది మంది నేతలకు, రెండో దశలో మరో 44 మందికి జాకెట్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 11 మంది మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్, రాజ్‌భరత్‌తో పాటు బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ ఉన్నట్లు సమాచారం.



మరోవైపు బీజేపీకి చెందిన పలువురు కీలక నేతల భద్రతను కూడా పెంచినట్లు సమాచారం. స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్ తదితరులకు భద్రతా కవరేజీ విస్తరించినట్లు వర్గాలు పేర్కొన్నాయి.మరో 98 మందికి భద్రతబుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లతో పాటు రాష్ట్రంలోని మరో 98 మంది నేతలు, ప్రముఖులకు వివిధ కేటగిరీల భద్రత కల్పించనున్నట్లు సమాచారం. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకుల పర్యటనలు, ప్రజా కార్యక్రమాలు పెరగనున్నందున భద్రతా ఏర్పాట్లను ముందుగానే బలోపేతం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎవరికి ఏ స్థాయి భద్రతను ఎందుకు కేటాయించారు? ముప్పు అంచనాకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించలేదు.ఎన్నికల కసరత్తులో బీజేపీ వేగంమరోవైపు 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. కీలకమైన ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల బాధ్యతను పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేకు అప్పగించింది. ఎన్ని కల నిర్వహణలో ఆయనకు ఉన్న విస్తృత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్‌ను రాష్ట్ర సహ ఇన్‌చార్జ్‌గా నియమించారు.కుల సమీకరణాలపై ప్రత్యేక దృష్టియూపీలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బీజేపీ సామాజిక, కుల సమీకరణాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ), మైనారిటీ వర్గాలకు చెందిన నేతలకు పార్టీ పదవుల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని వివిధ సామాజిక వర్గాలను పార్టీతో మరింతగా అనుసంధానించడంతో పాటు, స్థానిక స్థాయిలో సంస్థాగత బలాన్ని పెంచడంపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.నియోజకవర్గాల వారీగా సర్వేలుఎన్నికల సన్నాహాల్లో భాగంగా బీజేపీ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా సర్వేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, బలమైన అభ్యర్థులు, స్థానిక సమస్యలు, సంస్థాగత బలం వంటి అంశాలపై ఈ సర్వేల ద్వారా సమాచారం సేకరిస్తున్నారు. ఎవరికి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి? ఏ ప్రాంతాల్లో పార్టీ బలహీనంగా ఉంది స్థానికంగా ప్రజలను ప్రభావితం చేసే అంశాలేంటి వంటి విషయాలపై ఈ సర్వేల ద్వారా స్పష్టత తెచ్చుకునే ప్రయత్నం జరుగుతోంది. ఇక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, గుజరాత్?పై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీ, ఆయా రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లు, కో-ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపుర్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్? రాష్ట్రాల్లో ఏడాది ఎన్నికలు జరగనున్నాయి.